కర్నూలు । నంద్యాల
వార్త
12 ఫిబ్రవరి , 2024 సోమవారం పేజీలు 4

# మహాశివరాత్రి పనులు వేగవంతం చేయండి: ఈఓ పెద్దిరాజు

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త** మార్చి 1వ తేది నుండి 11 వరకు మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో అధికారులు పనులను వేగవంతం చేయాలని శ్రీశైలదేవస్థానం ఈఓ పెద్దిరాజు తెలిపారు. పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, వైదిక సిబ్బంది పాల్గొన్నారు. భక్తులకు దర్శనం ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, అన్నప్రసాద వితరణ, శివదీక్ష భక్తులకు ఏర్పాట్లు మొదలైన అంశాల గురించి చర్చించడం జరిగింది. అదే విధంగా కలెక్టర్ ఆదేశించినట్లు అన్ని విభాగాల వారిగా 20శాతం మేరకు అధికంగా ఆయా ఏర్పాట్లను చేయాలన్నారు. ఆలయం క్యూలైన్ల నిర్వహణా, భద్రతా సిబ్బంది, పరస్పర సమన్వయంతో పనిచేయాలన్నారు. అన్నప్రసాద వితరణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తగిన సంఖ్యాలో ముందస్తుగానే లడ్డూ ప్రసాదాలు సిద్ధం చేసుకోవాలన్నారు. భక్తులకు సులభంగా ఆయా ప్రదేశాలను చేరుకునే వీలుగా క్షేత్రపరిధిలో విస్తృతంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈలు రామకృష్ణ, మురళీధర్‌రెడ్డి, ఏఈఓ మల్లికార్జునరెడ్డి, ప్రజాసంబంధాల ఆదికారి టి. శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, పర్యవేక్షకులు, తదితరులు శ్రీశైలంప్రభ సంపాదకులు డాక్టర్ పాల్గొన్నారు.



# పెళ్లి సందడి..!



- వివాహ మహోత్సవాలకు శుభముహూర్తాలు..
- మూడు నెలలు 30 శుభ ఘడియలు..
- ఏప్రిల్ దాటితే ఆగస్టు వరకు ఆగాల్సిందే..
- పెళ్లి మండపాలు, వంట సామాగ్రికి ఎనలేని గిరాకి..

2లో

"పెళ్లి సందడికి మండపాలు సిద్ధమయ్యాయి.. మాఘమాసం రాకతో మంచి ముహూర్తాలు కూడా వెంట తెచ్చింది.. కొన్ని రోజులుగా శుభ కార్యాలు లేకపోవడంతో మౌనంగా ఉన్న పెళ్లి మండపాలు సందడితో కళకళలాడు తున్నాయి.. మాఘమాసం నుంచి శ్రీ క్రోధి నామ సంవత్సర చైత్రమాసం వరకు మూడు నెలల పాటు మంచి ముహూర్తాలున్నాయి..ఇందులో భాగంగా ఆదివారం జిల్లాలో పలు ప్రాంతాల్లో భాజా భజంత్రీల మధ్య వందల సంఖ్యలో జంటలు ఒక్కటయ్యాయి.. పెళ్లిలతో పాటు గృహ ప్రవేశాలు, భూమి పూజలు, ఉపనయనాలు, బారసాలలు, విగ్రహ ప్రతిష్టలు ఇలా అన్ని శుభకార్యాలకు అనువుగా 30కి పైగానే శుభ ఘడియలున్నాయి.. చైత్రమాసం దాటిన తర్వాత ఆగస్టు వరకు మంచి ముహూర్తాలు లేని నేపథ్యంలో అన్ని శుభకార్యాలను నిర్వహించేందుకు అందరూ సిద్ధమయ్యారు.. శుభ ఘడియలు ఆరంభమవుతున్న సందర్భంగా ఎటు చూసినా సందడి వాతావరణం, హడావిడి కనిపిస్తోంది.. దీంతో మునుపెన్నడు లేని విధంగా కళ్యాణ మండపాలు, కేటరింగ్‌లతో పాటు అనుబంధ వ్యాపారాలకు ఎనలేని డిమాండ్ నెలకుంది.. వీటితో పాటు వ్రస, వాణిజ్య, బంగారు దుకాణాలు సైతం కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి"..

కోసిగి, ప్రభాతవార్త :

# సరస్వతి క్షేత్ర అభివృద్ధి ఇంకేనాళ్లు.. వేచి చూడాలి...!

- : సరస్వతి క్షేత్ర అభివృద్ధి ఇంకేనాళ్లు వేచి చూడాలి...!
- : భారతమ్మ జన్మదిన వేడుకలకు నామమాత్రపు పనులు
- : అమ్మవారి కానుకలతోనే భారతమ్మ జన్మదిన వేడుకలు
- : భక్తులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తామంటున్న ఈఓ మోహన్‌కుమార్
- : ఈనెల 14న నల్లమల అంతా సరస్వతిదేవి జన్మదిన వేడుకలు
- : వసంత పంచమి వేడుకలకు సిద్ధమవుతున్న కొలనుభారతి క్షేత్రం





**ఆత్మకూరు ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** గత ప్రభుత్వాలు నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం చేయడం అందరికి తెలసిన విషయమే వైసిపి ప్రభుత్వంలో కొలనుభారతి క్షేత్రంను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించడంలో విఫలమైందని చెప్పవచ్చు. ఈనెల 14వతేదిన నల్లమలలో వెలసిన చదువుల తల్లి సరస్వతి కొలనుభారతి దేవి జన్మదిన వేడుకల సందర్బంగా దేవదాయశాఖ ఆధ్వర్యంలో నామ మాత్రపు పనులను చేపట్టి భక్తాదులకు మౌళిక సదుపాయాలు కల్పిస్తా_రా లేదా అనే విషయం తెలియాల్సి ఉంది. ఇప్పటి వరకు అమ్మవారికి వేసిన కానుకలతోనే ఆలయ అభివృద్ధి పనులు చేపదుతున్నట్లు సమాచారం. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండల పరిధిలోని శివపురం గ్రామం నుంచి 5కిలో మీటర్ల దూరంలో అటవీశాఖలో కొలనుభారతి దేవి ఆలయంతో పాటు సప్త శివాలయాలు ఉన్నాయి.

• వివరాలు 2లో

దేశంలోనే చదువుల తల్లి సరస్వతి ఆలయాలు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో నల్లమలలో వెలసిన కొలనుభారతి ఆలయంలో చదువుల తల్లి సరస్వతి భక్తులకు ప్రతి సంవత్సరం జన్మదిన వేడుకల సందర్బంగా వసంత పంచమిని పురస్కరించుకోని భక్తాదులకు దర్శన భాగ్యంను కల్పిస్తారు. ఇతర రాష్ట్రాల నుంచి భక్తాదులు వేల సంఖ్యలో తరలి వస్తారు.

## రూ.45 లక్షలతో అభివృద్ధికి శ్రీకారం

- ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్, మేయర్ బి వై రామయ్య



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** కర్నూలు నియోజకవర్గంలోని జోహరాపురం 18వ వార్డు నందు కెసి కెనాల్ పొడువునా సిసి రోడ్డు మరియు ఫెన్సింగ్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మేయర్ బి వై రామయ్యలు పాల్గొని తదనంతరం పార్టీ జెండా అవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మరియు నగర అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, గద్దం రామకష్ణ, స్థానిక వార్డు కార్పొరేటర్ పల్లవి, వార్డు నాయకులు లేపాక్షి, అక బ్బర్, చందు, చెన్నమ్మ, మాధవ్‌స్వామి, సూర్యమోహన్, నాగేంద్ర, విజయలక్ష్మీ, గారిబా, భాస్కర్, అనిల్, నాగ రాజు, మద్దిలేటి, జమ్మన్న, జమీల, ఫాతిమా, మాబాషా, చెన్నప్ప వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య..!



**క్రిష్ణగిరి, ఫిబ్రవరి11, ప్రభాతవార్త :** మండల పరిదిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కమ్మ మానస(27) వివాహిత మహిళ అత్తింటి వారి వరకట్న వేదింపులు భరించలేక పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకొని మరణించింది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు ఓర్వకల్లు మండలం బ్రహ్మణ పల్లె గ్రామానికి చెందిన నారాయణరెడ్డి కూతురు మానసను క్రిష్ణగిరి మండలం రామకృష్ణా పురం గ్రామానికి చెందిన గంగాధర్‌కు ఇచ్చి వివాహం చేశారు. పెండ్లి అయినప్పటి నుంచి అదనపు కట్నం కోసం వేధించేవారన్నారు. శనివారం రోజు అదనపు కట్నం కోసంశారీకంగా మానసి కంగా హింసిస్తున్నారని తల్లిదండ్రులకు పోన్ చేసితెలియజేయగా రేపు వచ్చి మాట్లాడుతామని వారు తెలిపారు. కాని ఆమె జీవితంపై విరక్తి చెంది పుగుగుల మందు త్రాగింది. ఇరుగు పొరుగు వారు గమనించి చికిత్స నిమిత్తం కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుచూ కోలుకోలేక ఆదివారం మృతి చెందింది. వారి కుటుంబసభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు 4గురిపై వరకట్న కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

## నారాయణ పాఠశాలలో వీడ్కోలు సంబరాలు..!

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** నారాయణ పాఠశాలలో ఆదివారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సంబంరాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాప్ అధ్వర్యంలో వీడ్కోలు సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరయిన స్కూల్ ఏజిఎం రమేష్‌కుమార్ విద్యార్థులు జీవిత లక్ష్యాలు అనుసరించే విధానంపై వివరించారు. ముందుగా అతిథి చేతులమీదుగా జ్యోతిప్రజ్వలన చేసి వీడో ్కలు సంబరాలు ప్రారంభించారు. నూతన అలోచనలతో పోటిపడుతున్న తరుణంలో విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదివితే ఫలితాలు వస్తాయన్నారు. జీవితంలో నిత్యవిద్యార్థిగా ఉన్నప్పుడే ఉత్తమ విద్యార్థిగా రాణిస్తారని సమయం వృధాచేయకుండా ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. ఈఏడాదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిధుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మీ, అన్వర్, జోనల్ కో-ఆర్డినేటర్ భాగ్యలక్ష్మీ, అరుణ, శ్రీలక్ష్మీలు పాల్గొన్నారు.




# అమ్మో.. ముందే వేసవి..!

- ఎండలు మెండు.. ఉక్కపోత నిండు..
- చలి కాలంలో ఉష్ణం.. బేంబేలు పడుతున్న జనం..



ఫిబ్రవరి అంటేనే చలికి గజగజలాడే సమయం.. ముఖ్యంగా ఈ ఫిబ్రవరిలోనే వచ్చే శివరాత్రికి చలి శివ..శివ అంటూ వెళ్తుందని పెద్దల నానుడి.. కానీ ఫిబ్రవరి రెండో వారం ఇంకా రానే లేదు.. అప్పడే భానుడి ప్రతాపం కనిపిస్తోంది.. గడిచిన మూడు, నాలుగు రోజుల నుండి జిల్లాలో పలు చోట్ల 36 డిగ్రీల నుంచి 38 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. ఒక్కసారిగా మారిన వాతావరణంతో ప్రజలు బేంబేలు పడుతున్నారు.. అయితే ఈ సారి ఎండలు ముందే రానున్నాయని..గత ఏడాది కంటే కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండనున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు.. వాతావరణ శాఖ ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకోమంటూ కొన్ని హెచ్చరికలను జారీ చేసింది.. ఈ ఏడాది ఎండలు బాబోయ్ అనేలా ఉంటాయని పేర్కొంటోంది..

**కోసిగి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఎల్‌నినో ప్రభావంతో ఈ సంవత్సరం చలికాలం కూడా చాలా వేడిగా గడుస్తుంది.. చలి కాలం మొత్తం పూర్తి అవడానికి ఇంకా నెల రోజుల సమయం ఉన్నప్పటికీ వాతావరణం మాత్రం వేడి వేడిగా మారుతోంది.. గత సంవత్సరంతో పోల్చితే ఈ చలికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది.. ఈ ఫిబ్రవరి చివరి నుంచి వేసవి కాలం మొదలు అవుతోందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.. కానీ మామూలుగా అయితే ఉగాది నుండి ఆమని మొదలు కానున్న సమయం తరువాత వేసవి కాలం మొదలు కావాల్సి ఉండగా ఈ సారి అందకు భిన్నంగా ఫిబ్రవరి నెలలోనే వేడి అధికం కావడంతో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు.. ముఖ్యంగా మార్చి నెల రెండో వారం నుండి వేసవి ప్రభావం మొదలు అవుతుంది.. కానీ ఈ సంవత్సరం నెల ముందు నుండే అంటే ఫిబ్రవరి రెండో వారం నుండే ఎండలు సుర్రు..సుర్రు మనడానికి రెడీ అవుతోందని వాతావరణం శాఖ తెలుపుతోంది.. అయితే ఇందుకు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదం తప్పదని హెచ్చరిస్తు న్నారు నిపుణులు.. దీనంతటికీ కారణం వాతావరణంలో ఏర్పడిని ఎల్‌నినో ప్రభావం అని అంటు న్నారు.. దీని వల్ల భూతాపం ఎప్పటికప్పుడు పెరుగుతుందని అంటున్నారు.. అయితే ఈ వేసవిలో వడగాల్పుల ప్రభావం ఎక్కువగా చూపనుంది.. వేసవి మొత్తం మీద వేడి గాలులు కొన్నిసార్లు వడగాల్పులు పలు విధాలుగా చూపే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలుపుతోంది.. అయితే తగిన జాగ్రత్తలు తప్పనిసరి అని అంటున్నారు.. ఏది ఏమైన వేసవి కాలం ముందే వచ్చిందా అన్నట్లు ఎండలు మండుతు న్నాయి.. కావున ప్రజలు ఎక్కువగా ఎండల్లో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

# అధిష్టానం ఆదేశిస్తే.. డోన్ నుండి పోటి చేస్తా..!

గతంలో జగన్‌ను నమ్మి ఓట్లు వేసి మోసపోయారు : మాజీ రైల్వేశాఖ మంత్రి కోట్ల సూర్యప్రకాశరెడ్డి

**ప్యాపిలి ఫిబ్రవరి11 ప్రభాతవార్త :** టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశిస్తే డోన్ నుండి పోటి చేస్తామని రైల్వేశాఖ మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశరెడ్డి అన్నారు. ప్యాపిలి పట్టణంలోని షాదీఖానాలో జరిగిన వివాహానికి కోట్ల హాజరై వధువరులను ఆశీర్వదించారు. అనంతరం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు ఎక్కడి నుండి పోటి చేయమంటే అక్కడి నుండి పోటి చేస్తామని ప్రకటించారు. డోన్ నుండి పోటి చేయమని అధికారికంగా ప్రకటిస్తే తాము సిద్దంగా ఉన్నామన్నారు. వైఎస్. రాజశేఖర్‌రెడ్డి కుమారునిగా వైఎస్‌జగన్‌ను ప్రజలు నమ్మి ఓట్లు వేసి మోసపోయారని పేర్కొన్నారు. రోడ్లు వేయడమే అభివృద్ధి కాదని, గ్రామాలలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండ పరిష్కరించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభివృద్ధి అని స్పష్టం చేశారు. మారుమూల ప్రాంతమైన ప్యాపిలి మండలంలోని గ్రామాలలో కెయి. క్రిష్ణమూర్తి, తాము అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. కోట్ల, కెయి కుటుంబాల కలయిక వల్ల డోన్ నియోజకవర్గం నుండి టిడిపి విజయం సాధించి జెండాను ఎగురవేస్తామని ప్రకటించారు. గ్రామాలకు వచ్చి కులమతాలకు అతీతంగా ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. చెరువులకు హంద్రీనీవా నీటిని కెయి. క్రిష్ణమూర్తి నింపారని గుర్తుచేశారు. డోన్ ప్రజలకు గాజులదిన్నె నుండి తాగునీటిని తెచ్చింది ఎవ్వరు ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. గ్రామాలలో కలిసికట్టుగా ఐక్యంగా ప్రజలు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్యాపిలికి వచ్చిన కోట్లకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నాన్‌లోకల్స్ పోటీ చేయరాదనేది రాజ్యాంగంలో ఉందా..?

- పార్టీ ఆదేశాల మేరకే తామంతా పనిచేస్తాం..!



2లో

**కోడుమూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఎన్నికల్లో నాన్‌లోకల్స్ పోటీ చేయరాదని రాజ్యాంగంలో ఉందా .. అని కోడుమూరు సింగిల్ విండో అధ్యక్షులు బి.వి క్రిష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జీతూరి ప్రవీణ్‌కుమార్, కోడుమూరు మండల వైసీపీ కన్వీనర్ రమేష్ నాయుడు మాజీ ఎంపిటీసీ సభ్యులు లింగన్న, బోరెల్లి సోమన్నలు ప్రశ్నించారు. ఆదివారం కోడుమూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఒక వర్గంకు చెందిన వైసీపీ శ్రేణులు అంతా ఎమ్మెల్యే వర్గీయులు చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో ఖండించారు. ఎక్కడో దంత వైద్యునిగా ఉన్న డాక్టర్ సుధాకర్‌ను తమ నేత కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి చలువతో రాజకీయ ప్రవేశం చేయించిన విషయం మరిచారా... అని వారన్నారు. ఆ రోజు కూడా కోడుమూరు అసెంబ్లీ స్థానంకు వైసీపీ నుంచి పోటీ చేసిన జరదొడ్డి సుధాకర్ పత్తికొండ నియోజకవర్గంకు చెందిన వారినే పోటీకి దింపి గెలిపించుకున్నానమన్నారు. ఆ.. నాడు గుర్తుకు రాని నాన్‌లోకల్ గురించి నేడు ఎందుకు ప్రస్తావన చేస్తున్నారన్నారు.

## మిడుతూరు మండలంలో మల్లికార్జున రిజర్వాయర్.. నిర్మాణం విరమించాం..!

- ఆందోళన చెందకండి ; ఈఈ శుభకుమార్

2లో

**మిడుతూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త;** మిడుతూరు మండలంలో తలపెట్టిన మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణాన్ని విరమించడం జరిగిందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గోరుకల్లు రిజర్వాయర్ ఈఈ శుభకుమార్ తెలిపారు. గత సంవత్సరం సున్నంపల్లి, చింతపల్లి, గుడిపాడు గ్రామాల పరిధిలోని మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడానికి పొలాల సర్వేకు అధికారులు సిద్ధమయ్యారు. దీంతో రైతులు, గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురై తాము తీవ్రంగా నష్టపోతామని రిజర్వాయర్ నిర్మాణాన్ని విరమించుకోవాలని స్థానికంగా ప్రజలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం జిల్లా కేంద్రమైన నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఆయా గ్రామాల ప్రజలు ఆందోళనకు దిగడం, అదే సమయంలో ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి రైతుల పక్షాన నిలబడి ఆందోళనలో పాల్గొనడంతో, అప్పటి జిల్లా కలెక్టర్ జిలానీ స్వయంగా రైతుల వద్దకు చేరుకొని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## మహిళల అభ్యున్నతే సిఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం - బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



**పగిడ్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మహిళల అభ్యున్నతే సిఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమనీ ఎపిశాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. ఆదివారం పగిడ్యాల మండలంలో వైఎస్ఆర్ ఆసరా సంబరాలలో భాగంగా నాలుగవ విడత ఆసరా వార్షికోత్సవ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఎపి శాప్‌చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనచేసి రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పొదుపు మహిళలతో కలిసి పాలాభిషేకం చేసిన అనంతరం 557 స్వయం సహాయ సంఘాలకు రూ. 6.82కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎపిశాప్‌చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం కేవలం హామీలు ఇచ్చి ప్రలోభపెట్టిందనీ, అమలుచేయడంలో ఘోరంగా విఫలం చెందిందన్నారు. రాష్ట్రంలో ఉన్న మహిళలకు పసుపు కుంకుమ పేరుతో చంద్రబాబు మోసం చేశారన్నారు. ఎన్నికలప్పుడే చంద్రబాబుకు ప్రజలు గుర్తుకు వస్తారనా న్నరు. వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒకో ్కఇంటికి రూ. 2లక్షల నుండి 3లక్షలవరకు సంక్షేమ పథకాల ద్వారా లబ్దిచేకూరాయన్నారు. మ్యానిఫెస్టో ్టలో ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేసిన ఘనత సిఎం జగన్మోహనరెడ్డికి దక్కుతుందన్నారు. పొదుపుసంఘాల మహిళలకు ఆర్థికంగా ఎదగాలనే ల క్ష్యంతో ఎన్నోసంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, తహశీల్దార్ నాగేశ్వరావు, ఎంపిడిఓ కవిరాజు, ఎంఈఓ సుభాన్, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ శేషన్న, ఎంపిటిసి మిద్దె స్వాములు, ఎపిడి దేగలయ్య, ఎపిఎం శ్రీనివాసులు, ఎపిఓ మద్దిలేటి, రమేష్‌నాయుడుభూషిరెడ్డి, శివానంద భారతి స్వామీజీ, వైకెపి పొదుపు సంఘాల మహిళలు, అధికారులు అనదికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి సందడి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివాహాల కోలాహలం ఆరంభమైంది.. మాఘమాసం మంగళవారం 13వ తేది నుంచి శ్రీక్రోధి నామ సంవత్సరం చైత్రమాసం వరకు అంటే ఏప్రిల్ 28 వరకు మూడు నెలల్లో మంచి ముహూర్తాలున్నట్లు పండితులు తెలుపుతున్నారు.. రెండు నెలల విరామం తరువాత మళ్లీ వివాహాలు మొదలు అవుతుండడతో కళ్యాణ మండపాల వద్ద పెళ్లి బృందాల సందడి మొదలైంది.. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మూడు ముళ్లతో వందల సంఖ్యలో నవ జంటలు ఒక్కటి కానున్నాయి..

**శుభ ఘడియలు ఇవే:**

మాఘమాసం, ఫాల్గుణమాసం, చైత్రమాసంలో సుమారు 30 వరకు విశిష్టమైన ముహూర్తాలు ఉన్నట్లు వేద పండితులు చెబుతున్నారు.. ఫిబ్రవరి నెలలో 7, మార్చి నెలలో 11, ఏప్రిల్ నెలలో 10 రోజుల పాటు మంచి ముహూర్తాలు ఉన్నట్లు తెలుపుతున్నారు.. ముఖ్యంగా ఫిబ్రవరి నెల మాఘ మాసానికి సంబందించి ఈ నెల 13, 14, 15, 18, 24, 28. 29 తేదీల్లో ముహూర్తాలు ఉన్నట్లు పండితులు చెబుతున్నారు. వచ్చే నెల ఫాల్గుణ మాసం మార్చికి సంబందించి 2, 3, 15, 17, 20, 22, 24, 25 తేదీల్లో ఉన్నట్లు, దీంతో పాటు చైత్రమాసమైన ఏప్రిల్ 9, 18, 19, 20, 21, 22, 24, 26 తేదీలలో వివాహాలు జరిగేందుకు శుభఘడియలుగా పురోహితులు చెబుతున్నారు.. ఏప్రిల్ 28వ తేదీ నుండి మూడం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో శ్రావణమాసం వరకు అనగా ఆగస్టు నెల వరకు వివాహ ముహూర్తాలు లేవని చెబుతున్నారు.. వైశాఖ, జేష్ఠ్య మాసాల్లో వివాహ ముహూర్తాలకు లేవని పంచాంగకర్తలు వ్యవహరిస్తున్నారు.. ఆ తరువాత ఆషాడం, శూన్యమాసం కావడంతో శుభకార్యాలు పనికిరావని తెలుపుతున్నారు.. మళ్లీ శ్రావణమాసం అంటే ఆగస్టు నుండి తిరిగి వివాహాలు జరిపించుకోవచ్చని పురోహితులు చెబుతున్నారు..

**మొదలైన సందడి:**

శుభకార్యాలకు అనువైన శుభ ఘడియలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శుభకార్యాలు నిర్వహించేందుకు అందరూ సిద్ధమయ్యారు.. ముఖ్యంగా పెళ్లీలు, గృహ ప్రవేశాలు, శంఖుస్థాపనలు వంటి శుభకార్యాలతో పాటు విగ్రహ ప్రతిష్టాపనలు, ఆలయ ప్రారంభోత్సవాలకు అనువైన ముహూర్తాలు వచ్చిన నేపథ్యంలో అన్ని చోట్ల సందడి వాతావరణం నెలకొంది.. ఈ మూడు నెలల పాటు ఉన్న మంచి ముహూర్తాలలో వేల జంటలు ఒక్కటి అవుతుండడంతో పెళ్లి శుభకార్యానికి అవసరమైన అన్ని వస్తు సామాగ్రికి గిరాకి పెరిగింది..

**ఫంక్షన్‌హాళ్లు, క్యాటరింగ్‌లకు డిమాండ్:**

జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో పెళ్లీలు జరుగుతుండడంతో వధు, వరుడులకు సంబందించిన తల్లిదండ్రులు ముందస్తు పనులపై దృష్టి సారించారు.. ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, క్యాటరింగ్, పురోహితులు, బాజాభజంత్రీలు, అర్కెస్ట్రా, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫి, ప్రీ వెడ్డింగ్ షూట్‌లు, ట్రావెల్‌కార్లు ఇలా పెళ్లికి అవసరమైన వాటిని ముందస్తుగా బుక్ చేసుకోవడంపై దృష్టి సారించారు.. వివాహాలకు అవసరమైన పట్టు వస్త్రాలు, బట్టలు, బంగారు ఆభరణాలు ముందస్తుగా కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి.. జిల్లాలో ప్రధాన పట్టణాల్లో షాపింగ్ మాల్స్, బట్టల దుకాణాలు, జ్యువెల్లరీ, డ్రెసెస్, లేడీస్ ఎంపోరియంలు, ఫ్లవర్ డెకరేటర్సు ఇలా పలు వ్యాపారాలు పుంజుకోనున్నాయి.. వివాహాల సీజన్‌లో జిల్లాలో మొత్తంగా రోజుకు రూ.కోటీ నుంచి రూ.4 కోట్ల వరకు వ్యాపార లావాదేవీలు జరుగుతాయని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నారు..

## సరస్వతి క్షేత్ర అభివృద్ధి ఇంకేనాళ్లు వేచి చూడాలి...!

**(మొదటి పేజీ తరువాయి ) :** భక్తాదులు ఇక్కడ చిన్న పిల్లలకు అక్షరబ్యాసం చేసేందుకు పెద్ద ఎత్తున్న తరలి వస్తారు. రాష్ట్రంలోనే ఏకైక సరస్వతి ఆలయం ఉండడంతో గత నాలుగు సంవత్సరాల నుంచి అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. నిధుల కొరత అధికారుల నిర్లక్ష్యం, పాలకుల పర్యవేక్షణ కరువు కావడంతోనే అమ్మవారికి నిధులు కేటాయించలేక పోతున్నారు. గత నాలుగు రోజుల క్రితం నూతన ఆలయ కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఒక వైపు వసంత పంచమి వేడుకలు దగ్గరలోనే ఉండడంతో మరో వైపు దగ్గరలోనే మౌళిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు ముందుకు వెళ్తున్నారు. నీటి సౌకర్యం స్నానాల గదులు, భక్తాదులకు కావాల్సిన మౌళిక సదుపాయాలపై అధికారులు పర్యవేక్షణ చేయాల్సి ఉంది. ఈ ఆలయం సరస్వతి రూపంలో ఇక్కడ భక్తాదులకు దర్శనం ఇచ్చి భక్తులకు కోరికలు తీర్చే సరస్వతి తల్లి ఆలయ అభివృద్ధికి అడుగడుగునా ఆటంకలే తలెత్తుతున్నాయి. కార్తీక మాసంలో భక్తులు, మహాశివరాత్రిలో శివమాల ధరించిన శివస్వాములు, అక్షర బ్యాసం చేయించుకునేందుకు భక్తాదులు ఈ ఆలయానికి తరుచుగా భక్తాదులు వస్తునే ఉంటారు. నిధుల కొరత ఉండడంతో పనులు ఎక్కడా వేసిన గొంగలి అక్కడే నిలిచిపోయాయి. నూతన హంగులతో వేయడంలో పాలకవర్గం ఎలాంటి నిర్లక్ష్యం వ్యవహరించారో దీని చూస్తే అర్థం అవుతుంది.

**అమ్మవారి కానుకలతోనే వసంత పంచమి వేడుకలు..**

దేవదాయశాఖ ఈఓ మోహాన్‌కుమార్

కొలనుభారతి క్షేత్రం దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు కేటాయించకపోవడంతో అమ్మవారికి వచ్చిన కానుకలతోనే దాదాపు రూ.8లక్షల రూపాయాలు నిధులు ఉండడంతో ఆ నిధులతోనే వసంత పంచమి వేడుకల ఏర్పాట్లకు సిద్దమవుతున్నామని దేవదాయశాఖ ఈఓ మోహన్‌కుమార్ ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు.. శివపురం గ్రామంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ జామ్ వాహనాలను నిలిపి వేయడం జరిగిందన్నారు. కేవలం ఆర్‌టిసి బస్సుల ద్వారానే ప్రయాణం నిర్వహిస్తారని తెలిపారు. అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు మంజూరు కాలేదని తెలియజేశారు.

## నాన్‌లోకల్స్ పోటీ చేయరాదనేది రాజ్యాంగంలో ఉందా..?

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రస్తుతం కోడుమూరు అసెంబ్లీ వైసీపీ ఇంచార్జుగా ఎంపిక చేసిన ఆదిమూలపు సతీష్ కర్నూలుల్లోనే దశాబ్దకాలంగా ఇక్కడే ఉంటున్నారని అలాంటి వారు ఎలా నాన్‌లోకల్ అవుతారన్నారు. అంతే గాక గత ఎన్నికల్లో డాక్టర్ సుధాకర్ గెలుపుకు అడ్డుకున్న లాయర్ ప్రభాకర్,బలరామ్,సద్దల బాలక్రిష్ణ,అద్దుగుల రాజశేఖరరెడ్డి,వర్కూరు అయ్యప్పలు అంతా నేడు ఎమ్మెల్యే వెంట ఉంటున్నారన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వైసీపీ అభ్యర్థులను గెలవనీయకుండా టీడీపీతో జత కలసిన విషయం ఇంకా ఎవ్వరూ మరువలేదని ఆరోపించారు. తమ నేత దయదక్షాణ్యాలతో గెలిచిన ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ఆరు నెలల్లోనే వేరుగా ఉంటూ టీడీపీ వారిని వెంట బెట్టుకొని రాజకీయం చేసున్నారని విమర్శించారు. పేరుకే వైసీపీ ఎమ్మెల్యేగా డాక్టర్ సుధాకర్ ఉంటున్నారు కానీ ఆయన నుంచి లబ్ది పొందుతున్న వారంతా టీడీపీ వారేనన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే వర్గంలో స్థానిక సంస్థల నుంచి ఎంత మంది ప్రజాప్రతినిధులు ఉన్నారో వారి లిస్టును ఎక్కడకు తీసుకువస్తారో చెప్పండి .. అక్కడికి ... తమ వర్గానికి చెందిన వారి జాబితాను తాము తీసుకురావడానికి సిద్ధమని వారు సవాలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు ఎన్నికల్లో బరిలో దింపే వారు ఎక్కడి వారైనా తమ నేత కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు తామంతా సైనికులా పని చేసి వైసీపీ అభ్యర్థిని గెలిపించుకుంటామన్నారు. ఈ సమావేశంలో స్థానిక వైసీపీ నాయకులు వర్కూరు మాజీ సర్పంచ్ ఈశ్వరరెడ్డి,కురువ మాదులు,ఆకుల రవి,సుబ్బారావు,లక్ష్మీప్రసాద్‌లు ఉన్నారు.

## మిడుతూరు మండలంలో మల్లికార్జున రిజర్వాయర్.. నిర్మాణం విరమించాం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అనంతరం రైతుల్లో నెలకొన్న ఆందోళన అలాగే ఉండడంతో ఆయా ప్రాంతాల పొలాల క్రయ విక్రయాలపై ఆ ప్రభావం పడి, పొలాల విలువలు పడిపోయి కొనేవారు లేక, రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. దీంతో వివాహాలు, శుభకార్యాలు, పిల్లల చదువులు ప్రశ్నార్థకంగా మారి, పనులు జరగక రైతులు ఆర్థికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. అప్పటికి పొలాల సర్వేను రైతులు అడ్డుకోవడంతో నిలిచిపోయింది. కానీ రైతుల్లో నెలకొన్న ఆందోళన మాత్రం ఇప్పటికీ కొనసాగుతుంది. దీంతో స్పందించిన మిడుతూరు జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి ఇటీవల జరిగిన జెడ్పీ సమావేశంలో మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణంపై ఒక ప్రకటన చేయాలని ఇప్పటికీ రైతులు ఆందోళన నుంచి బయటపడలేదని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఈఈ విలేకరులతో మాట్లాడుతూ మిడుతూరు మండలంలో తలపెట్టిన మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణం విరమించడం అయ్యిందని అని చెప్పారు. ఈ విషయంపై ప్రభుత్వం కూడా రైతులకు తెలియజేయాలని కూడా సూచించిందని, అందులో భాగంగానే ఎటువంటి పరిస్థితుల్లో మిడుతూరు మండలంలో మల్లికార్జున రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమం లో డీఈ కిట్టన్న పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినం

**గడివేముల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని ఆర్యవైశ్యుల కులదైవం శ్రీమత్ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మాఘశుద్ధ విధియ ఆదివారంనాడు శ్రీమత్ వాసవీ కన్యకాపరమేవ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు ప్రత్యేక కార్యక్రమాలు అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సీతారామాంజనేయస్వామి ఆలయం నుంచి ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు, ఆర్యవైశ్య యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జై వాసవీ మాత నినాదాలతో భక్తిభావంతో, ఆర్యవైశ్య సోదరులు, సోదరీమణులు తమ ఐక్యతను చాటుతూ ర్యాలీగా బయలుదేరి అమ్మవారి శాలకు చేరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వసంతలక్ష్మి ముందుగా గణపతి పూజ చేసి తదుపరి అమ్మవారికి క్షీరాభిషేకం, శుద్ధోదక స్నానం, ఫల పంచామృతాభిషేకం చేసిన అనంతరం అమ్మవారిని సర్వాంగ సుందరంగా పూలమాలలతో అలంకరించారు. వాసవీమాత ఆత్మార్పణ మహోత్సవ యాగం (యజ్ఞం) నిర్వహించారు. అనంతరం మహా మంగలహారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బి.మధుసూదనగుప్తా, ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌కుమార్, ఎన్.మల్లికార్జున, కార్యదర్శి సి.వి.రమణయ్య, కోశాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఉప కార్యదర్శి సురేష్‌కుమార్, సలహాదారులు బుజ్జయ్య, పద్మనాభయ్య, శ్రీనివాసులు, కారయవర్గ సభ్యులు, ఆర్యవైశ్య సోదరసోదరీమణులు, యువతీ, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

## సమిష్టిగా ఉంటే సమస్యలు పరిష్కరించుకోవచ్చు

**గడివేముల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త;** దూదేకుల/నూర్‌బాషా కులస్థులందరూ సమిష్టిగా ఉంటే సమస్యలను పరిష్కరించుకోవచ్చునని నంద్యాల జిల్లా అధ్యక్షుడు వాసవీ దస్తగిరి, ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి, కోశాధికారి ఉసేనప్ప, జిల్లా యూత్ అధ్యక్షుడు గబ్బర్ దస్తగిరిలు అన్నారు. మండలకేంద్రమైన గడివేములలోని కొత్త బస్టాండ్ సమీపంలోని దూదేకుల సంఘం కార్యాలయంలో ఆదివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షలకు పైగా దూదేకుల జనాభా ఉందని, ఆ దామాషా ప్రకారం చట్టసభల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రాతినిత్యం కల్పించాలని కోరారు. అధికారంలో భాగస్వామ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మైనార్టీ పదవుల్లో వర్గీకరణ, దామాషా ప్రకారం దూదేకులకు పదవులతో పాటు బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ జమాల్‌బాషా, టీచర్ మహబూబ్‌బాషా, రైస్‌మిల్ జమాల్‌బాషా, రహీంబాషా, గఫూర్, మహ్మద్ ఆలీ, ఐలన్న, యువ నాయకుడు యాసిన్‌బాషా, ఫోటో గ్రాఫర్ చాంద్‌బాషా, ఖాలిక్, సోఫీ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవ్యాప్తంగా సనాతన ధర్మాన్ని విస్తరింపచేయాలి

**- ఆర్‌ఎస్‌ఎస్ ప్రభావం విస్తరించాలి-వాటి భావజాలను ఎప్పటికి హిందువులు కాదనరాదు**

**- స్వయం సేవక్ సంఘ్ విధానం అందరు అర్థం చేసుకోవాలి**

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః**



నిస్వార్థంగా సమాజసేవయే ఏకైక కార్యంగా స్వయం సేవక్ సంఘ్ స్వరూప స్వభావాలు ప్రతి ఒక్కరు అర్థం చేసుకున్నప్పుడు హిందూ జాతిని జాగృతం చేసిన వారం అవుతామని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర చెప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సేవాల సంస్థగా నిస్వార్థ సమాజసేవయే ఏకైక కార్యంగా స్వయం సేవక్ సంఘ్ పనిచేస్తుందన్నారు. ఆదివారం నగరంలోని నరసింహారెడ్డి నగర్‌లో సంఘ్‌పరివార్ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయంసేవక్ సంఘ్ అభిప్రాయాలు, ప్రణాళికలు నిస్వార్థ ప్రజాసేవకై ఉంటాయన్నారు. స్వయంసేవక్ సంఘ్ అదేశాలు, అచరణలు తమ సిద్దాంతం కొరకు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో కర్నూలు రాష్ట్రీయ సేవా సంఘ సభ్యులు నాగేళ్ళ అజెయ్ బాబు, నాగేళ్ళ హరికిషన్, నంద్యాల సభ్యులు కర్నూలు జిల్లా బిజెపి వైస్ ప్రసిడెంట్ శ్రీరాములు యాదవ్, అధికార ప్రతినిధి రామాంజనేయులు, కర్నూలు మండల అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బొమ్మిరెడ్డిపల్లికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి రాక

**-బండలాగుడు పోటీలకు ఏర్పాట్లు పూర్తి...**



**వెల్దుర్తి, ఫిబ్రవరి11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి ఈనెల12న సోమవారం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి వస్తున్నారని గ్రామ వైకాపా నాయకులు యన్.మధుసూధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ పామయ్యతాత తిరుణాల సందర్భంగా నిర్వహిస్తున్న ఒంగోలు జాతి సీనియర్స్ విభాగం బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారన్నారు. గ్రామ సర్పంచ్ యన్.సునీతా మధుసూధన్‌రెడ్డి, గ్రామ వైకాపా నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల ఏర్పాట్లను మధుసూధన్‌రెడ్డి పరిశీలించారు. ఈ పోటీలను తిలకించేందుకు వచ్చే వారందరికి భోజనవసతి, త్రాగునీటి ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా ఆయన పామయ్యతాత ఆలయానికి కుటుంబసమేతంగా వెళ్లి స్వామి వారికి ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైకాపా నాయకులు చక్రపాణిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరిశుద్ధ లూర్ధుమాత వేడుకలు

**- కోరిన కోర్కెల తీర్చే తల్లి లూర్థుమాత (మేరిమాతా)**

**- రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త;** భక్తుల పాలిట కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా పరిశుద్ధ లూరుధుమాత (మేరిమాత) వెలుగొందిందని ఆదోని కోతలిక మండిగిరి బాలయేసు చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు, మద్దికెర విచారణ గురువు ఫాదర్ జార్జులు అన్నారు. ఆదివారం పట్టణంలోని శుక్రవారపేటలో వెలిసిన పరిశుద్ధ లూర్థుమాతా (మేరిమాతా) పండగ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ క్రీస్తు ప్రభు తల్లిగా పరిశుద్ధ మేరిమాతా ప్రపంచ మానవాళి భక్తులకు సుపరిచితురాలన్నారు. మేరిమాతా లూర్థు నగరంలోని బెర్నదెల్ అను బాలికకు 18 సార్లు దర్శనమిచ్చిందన్నారు. ప్రజల్లో భక్తి పెరిగి, విశ్వాసం అధికమయ్యిందన్ననరు. మరియతల్లి లూర్థునగరంలో వెలిసినందున లూర్థుమాతగా పేరు గడించిందన్నారు. లూర్థుమాత అడిగిన వరాలు ఇచ్చే కల్పవల్లి అన్నారు. ఈమె తన కుమారుడు క్రీస్తుప్రభువుకు మన తరపున ఏమి చెప్పినా నెరవేరుతాయన్నారు. మేరిమాతా (లూర్థుమాత పట్ల) ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించుకోవాలన్నారు. ముందుగా మరియతల్లి విగ్రహ ఊరేగింపు పురవీధుల గుండా నిర్వహించారు. ఈ కార్యం క్రమంలో నన్నూరు విచారణ గురువలు ఫాదర్ ప్రవీణ్, కర్నూలు కేడీఎస్‌ఎస్ డైరెక్టర్ ఫాదర్ సుధాకర్, ఉప్పలపాడు విచారణ గురువు జాన్ బ్రిటో, కన్యస్త్రీలు, క్రైస్తవులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోతిరెడ్డి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ టబ్బులు,బకెట్ల పంపిణీ

**- రూ.2లక్షల వస్తువుల వితరణ - పోతిరెడ్డి**



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామానికి చెందిన కీ.శే.లు పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవాటస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు పెద్దఎత్తున ప్లాస్టిక్ టబ్బులు,బకెట్లను పంపిణీ చేశారు. ఆదివారం బెలుం గ్రామంలో ట్రస్ట్ అధ్యక్షులు, సీనియర్ రాజకీయ నాయకులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి బెలుం గ్రామంలోని వివిధ వర్గాల కుటుంబాల వారికి ప్రతి ఇంటికి ఒక ప్లాస్టిక్ టబ్బు, బకెట్ ఉచితంగా అందజేశారు. సుమారు రూ.2లక్షల నిధులతో వెయ్యి మంది మహిళలకు వెయి టబ్బులు, వెయి బకెట్లను అందజేసినట్లు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. తమ తండ్రిగారైన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ కీ.శే.లు పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా విస్తృత సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో జమ్మలమడుగు సర్కిల్ నందు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసి ప్రజలకు ఉచితంగా తాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన పలువురు పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. తమ సొంత గ్రామమైన బెలుం గ్రామంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగా ప్లాస్టిక్ టబ్బులు, ప్లాస్టిక్ బకెట్లను తమ తల్లి పోతిరెడ్డి లక్ష్మిదేవి, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిన్నన్నా, రామసుబ్బారెడ్డి, పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## ఫోర్‌లైన్ క్రికెట్ విజేత రాయల్ జట్టు



**చాగలమర్రి, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలో రాయల్‌కేఫ్ సమీపంలోని క్రీడామైదానంలో ఫోర్‌లైన్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చాగలమర్రి పట్టణానికి చెందిన రాయల్ జట్టు విజేతగా నిలువగా రన్నర్‌గా మార్కెట్ లెవన్ జట్టు నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు సలీమ్, తాహీర్, వాజీద్‌లు మాట్లాడుతూ ఈ పోటీల్లో విజేతలైన రాయల్ జట్టుకు మొదటి బహుమతి రూ.20వేలు చక్రంబీడీ షబ్బీర్, రెండవ స్థానంలో నిలిచిన మార్కెట్ లెవన్ జట్టుకు రూ.10వేలు గోల్డ్‌స్మిత్‌లు జమాల్, షరీఫ్, మూడవ స్థానంలో నిలిచిన రైజింగ్ స్టార్ జట్టుకు రూ.5వేలు రాయల్ కేఫ్ రఫి, నాల్గవ స్థానంలో నిలిచిన సునీల్ జట్టుకు రూ.3500లు ముల్లా షబ్బీల్, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ ఎంపికైన సునీల్‌కు రూ.3వేలు అమరాన్ బ్యాటరీ డీలర్ ఆకుల ఇర్షాద్‌లు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవికి క్షీరాభిషేకం,పుష్పయాగం

**బేతంచెర్ల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:**



ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారు ఆత్మార్పణ దినం సందర్భంగా స్థానిక అమ్మవారుశాల నందు శ్రీ వాసవి కన్యకాపర మేశ్వరిదేవికి ఆదివారం క్షీరాభిషేకం, పుష్పయాగం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో అమ్మవారికి ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మోహన్‌రావు, వాసవి క్లబ్ అధ్యక్షులు సుబ్బయ్య గుప్త, వనితక్లబ్ అధ్యక్షులు సుభాషిణి, అదనపు కార్యదర్శి శేషమోహన్, గురువయ్య, రమణ, మధుసురేంద్ర, జనార్ధన్, కిషోర్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బలిజ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వివాహ వేడుకలు

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో బలిజ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కరణం రంగస్వామి, చందం మల్లికార్జున, పులివెందుల పట్టణానికి చెందిన జి.వి.రమణ ఆదివారం స్థానిక లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఉచిత వివాహ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో బలిజ కులస్థులు సుమారుగా 15 వేల జనాభా కలిగి ఉన్నారని, కావునా మన సంఘం ఆధ్వర్యంలో ఉచిత వివాహ వేడుకలు చేపడుతున్నట్లు తెలిపారు. కావునా ప్రతిఒక్క బలిజ సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే సంఘం సభ్యులకు ఎలాంటి అవసరం ఉన్న అధ్యక్ష, కార్యదర్శులను సంప్రదించాలని కోరారు. ఆదోని మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, మాజీ కౌన్సిలర్ భీమరాయుడు, మాజీ బలిజ సంఘం అధ్యక్షుడు లక్ష్మన్న, మాజీ మార్కెట్‌యార్డు మెంబర్ రంగన్న, అడ్వకేట్ నాగేంద్రయ్య తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించమంటే అరెస్టులా..!



**ఆలూరు, పిబ్రవరి 11, ప్రభాతవార్త :** దీర్ఘకాలంగా ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించమంటే అరెస్టులా అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, యుఈసిడబ్ల్యు డివిజన్ కార్యదర్శి కెఎన్ మాబులు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని విజయవాడలో జరిగే నిరాహార దీక్షలకు వెళ్లకుండ పోలీసులు అడ్డుకోవడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు కాంట్రాక్టు వర్కర్స్‌ను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని మండిపడ్డారు. కాలయాపనతో కార్మికుల సమస్యలను పరిష్కరించకుండ కాలయాపన చేస్తున్న ఈ ప్రభుత్వానికి భవిష్యత్తులో ఓటుతో తగిన గుణపాఠం చెబుతామన్నారు.

## కర్ణాటక మద్యాన్ని పూర్తిస్థాయిలో అరికడతాం

**- కర్ణాటక మద్యం కలిగి ఉన్న మహిళ అరెస్ట్**



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త;** కర్ణాటక మద్యాన్ని పూర్తిస్థాయిలో అరికడతామని, కర్ణాటక మద్యం సరఫరాకు పాల్పడే వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆదోని టూటౌన్ సీఐ డి.గోపీ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆదోని పట్టణంలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కాలనీలో బుజ్జమ్మ (వైఫ్ ఆఫ్ మునిస్వామి) అనే మహిళ 384 టెట్రా ప్యాకెట్లను కలిగి ఉండగా పక్కా సమాచారం మేరకు దాడులు చేసి స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు. సదరు మహిళపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

**దేవనకొండ, పిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దుబ్బనగుర్తి క్రాస్ దగ్గర అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టుకున్నట్లు సిఐ కె శ్రీనివాసులు ఆదివారం విలేకర్లకు తెలిపారు. పి కోటకొండ గ్రామానికి చెందిన సురేష్, శివాజీ అనే ఇద్దరు వ్యక్తులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఒరిజినల్ చాయిస్ టెట్రా ప్యాకెట్లను అదే గ్రామానికి చెందిన ఎర్రబుజ్జి రంగడు దగ్గర కొని తరలిస్తుండగా వారిని పట్టుకున్నట్లు తెలియజేశారు. వారిద్దరిని అదుపులోకి తీసుకుని టెట్రా ప్యాకెట్లను స్వాధీన పరచుకోవడంతో పాటు ఒక మోటారు సైకిల్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. కర్ణాటక మద్యం అమ్మిన ఎర్రబుజ్జి రంగడు పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు.

## రానున్న ఎన్నికల్లో తెదేపాకు ప్రజలు బ్రహ్మరథం పడతారు..!

**- తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జునచౌదరి**

**ఆలూరు, పిబ్రవరి 11, ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జునచౌదరి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్‌హాలులో తెదేపా కార్యకర్త వెంకటేష్ కుమార్తె వివాహానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా నాలుగున్నరేళ్ల పరిపాలనలో సిఎం జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు. సైకో పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీకి బుద్దిచెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో అన్ని స్థానాల్లో తెదేపా విజయఢంక మోగించి చంద్రబాబు సిఎం కావడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేంద్రప్ప, మొలగవల్లి తెదేపా నాయకులు శ్రీనివాసులు, వెంకటేష్, ఆనంద్, వైకుంఠం యువత జహీర్, అనిల్ తదితరులున్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

**దేవనకొండ, పిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దుబ్బనగుర్తి క్రాస్ దగ్గర అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టుకున్నట్లు సిఐ కె శ్రీనివాసులు ఆదివారం విలేకర్లకు తెలిపారు. పి కోటకొండ గ్రామానికి చెందిన సురేష్, శివాజీ అనే ఇద్దరు వ్యక్తులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఒరిజినల్ చాయిస్ టెట్రా ప్యాకెట్లను అదే గ్రామానికి చెందిన ఎర్రబుజ్జి రంగడు దగ్గర కొని తరలిస్తుండగా వారిని పట్టుకున్నట్లు తెలియజేశారు. వారిద్దరిని అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి 90ఎంఎల్ 192టెట్రా ప్యాకెట్లను స్వాధీన పరచుకోవడంతో పాటు ఒక మోటారు సైకిల్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. కర్ణాటక మద్యం అమ్మిన ఎర్రబుజ్జి రంగడు పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు.

## దేవస్థాన ఒప్పంద ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి11, ప్రభాతవార్త :** శ్రీశైలందేవస్థానం నందు ఆలయ విభాగంలో కాంట్రాక్టు విధానంలో భజంత్రిగా విధులు నిర్వర్తిస్తున్న ఎ.డి.వి.లక్ష్మయ్య గుండేపోటుతో నవంబర్ నెల 2023 వ సంవత్సరంలో మరణించడం జరిగింది. కాగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఆదివారంనాడు శ్రీశైలందేవస్థానం నందు పనిచేయుచున్న ఒప్పంద మరియు పొరుగుసేవల సిబ్బంది వారి నెలవారి జీతం నుండి ఒకరోజు వేతనం మొత్తాన్ని రూ.2,51,339/లను చెక్కు రూపంలో అందజేసారు. ఈ మేరకు సంబందిత చెక్కులను మరణించిన ఉద్యోగి భార్య డి.వెంకటలక్ష్మమ్మకు ఈఓ డి.పెద్దిరాజు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రత ఏర్పాట్లు



**కొత్తపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఆంధ్ర బాసరగాఆ చెప్పుకునే మండల పరిధిలోని కొలువై ఉన్న కొలను భారతి పుణ్యక్షేత్రంలో ఈ నెల 14 నుండి జరగబోయే వసంత పంచమి వేడుకలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా ఏర్పాట్లు చేస్తామని ఆత్మకూరు రూరల్ సి.ఐ.నాగభూషణం తెలిపారు. ఆదివారం సి.ఐ. కొలనుభారతి క్షేత్రాన్ని సంధర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వసంత పంచమి వేడుకలకు ఆంధ్ర రాష్ట్రం నుండే కాక కర్ణాటక, మహారాష్ట్ర తెలంగాణ నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలి రానున్న నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండ ముందస్తుగా భారీ భంధోబస్తు ఏర్పటు చేస్తామని, ట్రాఫిక్ అంతరాయం కలుగుకుండా వాహానాదారులు ఖాళీగా ఉన్న ప్రదేశాలలో తమ వాహానాలను నిలుపుకొని పోలీసులకు సహాకరించాలని ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లుగా సి.ఐ.తెలిపారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలోని పాఠశాలలోని 1996-1997 ఎస్.ఎస్.సి. పూర్వపు విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన మహోత్సవం ఘనంగా నిర్వహించారు, చదువు అనంతరం ఎక్కడెక్కడో స్థిర పడిన వారు సమ్మేళనంలో ఒకరినొకరు ఆత్మీయంగ పలుకరించుకొని సంభరాలు జరుపుకున్నారు. తమకు విద్యను అందించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవదాసు, సరోజమ్మ, నాగేశ్వరయ్య, ఉదయబాస్కర్, రాబర్ట్, కృష్ణమూర్తి, మధుసూదన్‌శర్మ, పరమేశ్వరుడు గపూర్ తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో తీరనున్న నీటి ఎద్దడి

**నందికొట్కూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

పట్టణంలోని 15వ వార్డులో ఎంతో కాలంగా ఉన్న నీటి ఎద్దడి ఎట్టకేలకు పరిష్కారానికి నోచుకుంది. ఆదివారం శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేవాల మేరకు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి సహాకారంతో బోరు వేయడం జరిగిందని అందులో పుష్కలంగా నీరు పడిందని వార్డు కౌన్సిలర్ కె.కృష్ణవేణి తెలిపారు. కౌన్సిలర్ పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ బ్రహ్మయ్య ఆచారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీదేవి నుండి ప్రాణహాని ఉంది..!

### - ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పారా రాఘవేంద్ర




**మద్దికెర,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలోని హెచ్‌పి పెట్రోల్‌బంకు ఎదురుగా ఉన్న 444-2/బి సర్వేనంబర్ నందు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూమిని కేవలం ఎస్‌సిలకే కేటాయించాలని గత కొన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నటువంటి ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పారా రాఘవేంద్రను నియోజక వర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అనుచరులు వెంబడించడం,బెదిరించడం జరుగుతోందని ఆయన ఆదివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు స్థానిక ఎమ్మెల్యే ద్వారా ప్రాణహాని ఉందని త్వరలో స్థానిక పోలీస్‌స్టేషన్,జిల్లా ఎస్‌పిని కలవడానికి సంసిద్ధంగా ఉన్నానన్నారు. నా దళిత కుటుంబాల కోసం పోరాడుతున్నటువంటి నాపై మండలంలో ఉన్న కొందరు వైసిపి నాయకులు లేనిపోని మాటలు మాట్లాడుతున్నారన్నారు. బతుకు జీవనం కోసం వివిధ వృత్తులు ఎంచుకుని జీవనం కొనసాగిస్తున్నటువంటి నాపై కొందరు వైసిపి నాయకులు వివిధ రకాలుగా మాట్లాడడం జరిగిందన్నారు. మండలంలో అగ్రహారం,ఎడవలి తదితర గ్రామాల్లో కొందరు ఎస్‌సిలు ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేసుకున్నటువంటి వారిని తొలగించిన ఘనత ఈ వైసిపి ప్రభుత్వానిదేన న్నారు. మండలంలో ఎస్‌సిలకు వీరు ఎక్కడ పెద్దపీఠ వేసిన ఘనత లేదని ఎస్‌సిలకు ఈ ఇంటి పట్టాలు కేటాయించేవరకు ఈ యొక్క రిలే నిరాహార దీక్ష నిరంతరం కొనసాగుతూనే ఉంటాదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి జగన్నాథ్,ఉలిగప్ప,చిత్తకట్టి నాగరాజు,ఎల్‌ఐసి వెంకటేష్,గద్దల అజయ్,బిఎన్ పేట శేఖర్,ఓబులేషు,బండారు హనుమేష్ తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**ప్యాపిలి ఫిబ్రవరి11ప్రభాతవార్త:** గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేయాలని ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓంకార్ అన్నారు. మండల పరిధిలోని ఎస్.రంగాపురం గ్రామంలో ఆదివారం గిరిజనుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య, అంగన్‌వాడి పాఠశాల, స్మశానవాటిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గ్రామానికి చెందిన 50 కుటుంబాలు ఏపిటిఎఫ్‌లో చేరారు. అనంతరం గ్రామ సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మరమేసి పరమేష్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు మెడసారి సుంకన్న, జిల్లా గౌరవాధ్యక్షులు మరమేసి నాగన్న, మండల అధ్యక్షులు ఎరుకల బాలరాజు, మండల కార్యదర్శి మరమేసి గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో నీటికష్టాలు తలెత్తకుండ చూస్తాం

### - ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్

**హొళగుంద,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎండి హళ్లి గ్రామంలో నీటికష్టాలు తలెత్తకుండ చూస్తామని ఆ గ్రామ సర్పంచ్ సుధాకర్ అన్నారు. ఆదివారం గ్రామంలోని పలు కాలనీల్లో పైప్‌లైన్ లీకేజీలకు మరమత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బిసి కాలనీ,ఎస్‌సి కాలనీలో గత వారం రోజుల నుండి నీరు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. దీనిని గమనించి ఆ కానీల్లో పైప్‌లైన్లు లీకేజీ మరమత్తులు చేయించి కాలనీవాసులకు నీటిని అందించామన్నారు. అలాగే గ్రామస్తులు నీటిని వృధా చేయకుండ పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటిని వృధా చేయరాదన్నారు. గ్రామంలో ఇంకా ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నరంగన్న,కొండయ్య,విరుపాక్షిస్వామి,చాకలి కొండయ్య,తిమ్మారెడ్డి,రంగప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవరగట్టులో ప్రత్యేక పూజలు

**హొళగుంద,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :**



మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు గిరి స్వామి, మనోహర్ స్వామిలు మాల మల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి విశేష పూజలు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు కుంకుమ బండారు అంటిస్తూ,మెట్టుమెట్టుకు దీపాలు వెలిగిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## వైభవంగా షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**బేతంచెర్ల,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:**



పట్టణ శివార్లలోని కర్నూలు రహదారిలో కొలువైన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి.శ్రీ షిరిడి సాయిబాబా కృపదాం కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు.అనంతరం సాయంకాలం మంగళవాయిద్యాల మధ్య బాబా వారు ప్రత్యేకంగా అలంకరించిన రథం పై పట్టణ పురవీధుల గుండా విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.బాబాను దర్శించుకుని భక్తులు తన్మయత్వం చెందారు.ఆయా కార్యక్రమాల్లో కృపదాం కమిటీ ప్రతినిధులు బాబుల్‌రెడ్డి,వీరభద్రారెడ్డి, లక్ష్మీనారాయణశెట్టి,పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నిద్ర పోతున్న అదికార యంత్రాంగము మురికి కూపముగా మారిన నంద్యాల

**నంద్యాల, ఫిబ్రవరి 11,ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల మున్సిపాల్టిలో అదికార యంత్రంగమంఉ నిద్ర పోతుండటము వీదలు మురికి కూపముగా మారాయని కాంగ్రెస్ పార్టి అసెంబ్లీ ఇంచార్జి గోళ్ల రాజేంద్రప్రసాదు అరోపించారు. అదివారము అయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నంద్యాల మున్సిపాల్టి పారిశుద్యం పరిశుబ్రత ఎక్కడ ఇక్కడ పని చేస్తున్న అదికారులు నిద్ర మత్తులో ఉండటముతో వీదులన్నీ మురికకూపాలాలుగా మారాయని చెప్పారు. ముఖ్యంగా స్వపక్ష కౌన్సిలరు వార్డులోనే పారిశుద్యంనకు దిక్కులేదని చెప్పారు. నంద్యాల పట్టణంలోని ఎన్నడు లేని విదగముగా మున్సిపాల్టి స్థలాలుచకబ్జాకు గురవుతున్నా పట్టిచుకోవడములేదన్నారు. ఇక్కడ దాదాపు రూ 20కోట్ల విలువ చేసే రెండు ఎకరాల స్థలాన్ని కబ్జ చేవారని ఈ విసయంల రెవెన్యూ మున్సిపాల్టి అదికారులకు తెలిసిన కూడా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అరోపించారు. 42వార్డులోదోమలు నివారించడానాకి తీసుకోవల్సిన జాగ్రత్తలు తీసుకోవడము లేదని ఇందుకు అవసరమైన బ్లీచింగ్ ఫౌండరు సున్నము తదితర వాటికి నిదులు విడుదలవుతున్నాయి కాని సున్నం బ్లీచింగ ఫౌదరు అఫీకు చేరడము లేదని కొందరు కౌన్సిలర్లు కౌన్సిల్ దీస్టికి తెచ్చినా పలితము లేదన్నారు. పారశుద్య సిబ్బందికి ఇచ్చే బట్టలు సబుప్పలు ఇవ్వడలేదని కౌన్సిల్ సాక్షిగా సాక్షత్తు మాజీ చైర్మన్ దేశం సులోచన తెలిపిన చైర్మన్ మాబున్నీసా ఎమ్మెల్ఎ శిల్పా రవి, మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి దృష్టికి తేస్తే మీకు న్యాయం జరుగుతుందని అనడము ఎంత వరకు సమంజసమన్నారు ఇప్పుఇకైనా సమస్యలపైస్పందించి తనలాంటి నాయుడికిఅండగా రాజేంద్రప్రసాదు కోరారు.

## మెగా డిఎస్‌సి కాదు..దగా డిఎస్‌సి..

**మద్దికెర,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** మెగా డిఎస్‌సి కాదు..దగా డిఎస్‌సి..అని నిరుద్యోగ ఐకాసభ్యులు వీరేష్ కుమార్,చంద్రమౌళి,నరేంద్రలు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుదో్యగులతో చెలగాటమాడుతూ ఓట్ల కోసం నోటికొచ్చిన మాటలు మాట్లాడుతూ నిరుద్యోగులను నిండుగా ముంచిందన్నారు. మండల ఈటిఎఫ్ నాయకుడు నాగరాజు మాట్లాడుతూ 2024లో అప్రెంటీస్ విధానాన్ని తీసుకురావడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రంగన్న,మండల నాయకులు ఎంజి నాగరాజు,విశ్వనాథ్,అరుణ్‌కుమార్,ప్రకాష్ తదితరులున్నారు.

## గ్రామాభివృద్దే తమ లక్ష్యం : సర్పంచ్ రంగమ్మ

**హొళగుంద,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త**

గ్రామాభివృద్దే తమ లక్ష్యమని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,ఉపసర్పంచ్ భర్త దొడ్డబసప్ప,సర్పంచ్ తనయుడు పంపాపతిలు అన్నారు. ఆదివారం శ్రీ సిద్దేశ్వర స్వామి జాతర ఉత్సవాలు పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో జెసిబితో పిచ్చిమొక్కలు,ముళ్లకంపలు,రాళ్లు తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతర ఉత్సవాలలో ప్రజలు,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ పారిశుద్ద్య పనులు చేపట్టామన్నారు.

## గాడిద పాలు లీటరు రూ.3వేలు

### - కర్ణాటక,తెలంగాణ,మహరాష్ట్ర నుంచి గాడిద పాలు వ్యాపారులు
### - పిల్లల దగ్గు,ఆయాసం,ఆకలి మందగించిన దానికి దివ్యౌషధం



**గోనెగండ్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** గాడిద పాలు పిల్లలకు దివ్యౌషధం లాంటింది.ఈపాలు 50ఎంఎల్‌లు పిల్లలకు తాపితే దగ్గు,ఆయాసం,ఆకలి మందగించిన పలువ్యాధులు నయమ వుతాయని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లో నమ్మకం. దీంతో గాడిద పాలకు భలే గిరాకీ ఉంది. 50ఎమ్‌ఎల్ పాలు రూ.100 నుంచి రూ.150పలుకుంది.గత రెండు రోజులుగా గోనెగండ్ల మండలంలో కర్ణాటక,తెలంగాణ,మహరాష్ట్ర ప్రాంతాలకు చెందిన గాడిద పాల వ్యాపారులు తిరుగుతూ చిన్నపిల్లలు ఉన్న ఇండ్ల దగ్గర గాడిద పాల వ్యాపార ం చేస్తున్నారు.వారు అమ్మే లెక్కన లీటర్ గాడిద పాలు రూ.3వేలు పలుకుతుంది. ఈ సందర్భంగా మహరాష్ట్రకు చెందిన గాడిద యజమాని మాట్లాడుతూ ఈ పాలు చిన్నపిల్లలకు ఎంతో ఆరోగ్యాన్ని స్తాయని ఒక్కగాడిద రోజుకు 200ఎంఎల్ నుంచి 250 ఎంఎల్ పాలు ఇస్తాయని తెలిపారు.గోనెగండ్ల మండలంలోని పలు గ్రామాలకు కర్ణాటక,తెలంగాణ,మహరాష్ట్రలకు చెందిన దాదాపు కొంత మంది మహిళలు,పురుషులు వచ్చి గాడిద పాల వ్యాపారం చేస్తున్నట్లు అమె తెలిపారు.

## రెండు తెలుగు రాష్ట్రాల భజన పోటీల్లో విజేతలకు బహుమతులు



**ఆస్పరి,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో శ్రీ చింతలాముని..నల్లారెడ్డి స్వాముల 34వ ఆరాధన సందర్భంగా ఈ నెల 10వ తేదీ రాత్రి ఆలయ ధర్మకర్త పార్వతి ఆద్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు భజన పోటీలు నిర్వహించారు. ఈ భజన పోటీలలో గెలుపొందిన భజన బృందాలకు ఆదివారం బహుమతులు ప్రధానం చేశారు. అనంతపురం జిల్లా మరురు గ్రామానికి చెందిన శ్రీ చిన్న కదిరయ్య స్వామి భజన మండలి మొదటిస్థానంలో నిలవడంతో అరతులం బంగారాన్ని దాతలు మాజీ విఆర్ఓ సీతారామిరెడ్డి,లక్ష్మీకాటన్ మిల్ వై ప్రతాప్,2వ బహుమతి అనంతపురం జిల్లా శంకరాపురం గ్రామానికి చెందిన శ్రీ రామాంజనేయ భజన మండలికి 30తులాల వెండి,3వ బహుమతి అనంతపురం జిల్లా పెట్నికోట గ్రామానికి చెందిన శ్రీ సీతారామయ్యస్వామి భజనమండలి 25తులాల వెండి,4వ బహుమతి అనంతపురం జిల్లా గుత్తి ఆర్ఎస్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి భజన మండలికి 20తులాలు,5వ బహుమతి హెచ్ కైరవాడి సుంకులాపరమేశ్వరి భజన మండలికి 15తులాల వెండి,6వ బహుమతి విరుపాపురం గ్రామానికి చెందిన శ్రీ మారుతి భజన మండలి 12తులాల వెండి,7వ బహుమతి తురవగల్లు గ్రామానికి చెందిన సీతరామాంజనేయ భజన మండలికి 10తులాల వెండి,8వ బహుమతి ఐనకల్ గ్రామానికి చెందిన ఆంజనేయస్వామి భజన మండలి రూ.8తులాల వెండి,9వ బహుమతి పుప్పాలదొడి గ్రామానికి చెందిన శ్రీ గిడ్డాంజనేయస్వామి భజన మండలికి 6తులాల వెండి,10వ బహుమతి అనంతపురం జిల్లా మైలారం గ్రామానికి చెందిన శ్రీ మైలింగేశ్వర భజన మండలి 5తులాల వెండి,11వ బహుమతి హలిగేర గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయస్వామి భజన మండలి వారికి రూ.2వేలు బహుమతులు అందచేశారు. ఈ భజన పోటీలకు దాదాపు 20టీంలు కలిశాయన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామిరెడ్డి,గ్రామపెద్దలు రంగన్న,కరుణాకర్‌రెడ్డి,నల్లారెడ్డి,సిద్దయ్యస్వామి,సచివాలయ కన్వీనర్ రాజన్న, దస్తగిరి,మునిస్వామి, నల్లన్న,రంగముని,గోవిందు,రంగన్న,చిట్టెన్న తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక అక్రమ మద్యం రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

**హాలహర్వి,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :**



కర్ణాటక మద్యం అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు. ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించి 672 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు (7బాక్సులు)లను,ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకన్నామని అన్నారు. అరెస్టు చేసిన నింధితుడిని కర్ణాటక మద్యం రవాణా చేస్తున్న వారి గురించి విచారించి నింధితుల జాబితాలో మరో ముగ్గురు వ్యక్తులను చేర్చామని తెలిపారు. వారిని కూడా త్వరలోనే పట్టుకుని అరెస్టు చేస్తామని అన్నారు.

## జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కొళాయి

**పత్తికొండ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** జలజీవన్ మినషన్ కింద కేంద్రం ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇస్తుందని కిసాన్ మోర్చ అసెంబ్లీ ఇంచార్జ్ సిసి రంగన్న,బిజెపి అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు భాస్కర్,అడ్వకేట్,బిజెవైఎం మాజీ కార్యదర్శి నరేష్‌లు అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి,జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠల ఆదేశాల మేరకు పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండెగిరి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ప్రజలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నారన్నారు. విశ్వకర్మ యోజన పథకం కింద 18కులవృత్తుల వరకు లోన్‌లు ఇస్తున్నారని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి



**ఆస్పరి,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** 2023ఖరీఫ్ సీజన్‌లో కరువుతో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని కైరుప్పల,కారుమంచి,ములుగుందం గ్రామాల్లో నేడు తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితుల వల్ల రాష్ట్రంలో 300నుండి 400మండలాల్లో తీవ్రంగా రైతులు నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతుల ఖాతాల్లో నష్ట పరిహారం,ఇన్‌పుట్ సబ్సీడీని జమచేయాలని డిమాండ్ చేశారు. నేడు జరిగే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శులు బంగి రామాంజనేయులు,పెద్ద రంగన్న,సురేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

**పత్తికొండ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :**



క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని మైనార్టీ నాయకులు సాబ్దిన్ నూర్ భాషా అన్నారు. పట్టణంలో శ్రీ పోతులూరి వీరబ్రహేంద్ర స్వామి తిరునాల సందర్భంగా నిర్వహిస్తున్న సౌత్ ఇండియా లెదర్‌బాల్ టి20టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఆదివారం సచిన్ లెవెల్ వర్సెస్ ఫ్రెండ్స్ లెవెల్ మ్యాచ్‌లో సచిన్ లెవెల్ జట్టు విజయం సాధించింది. మద్యాహ్నం క్లాసిక్ క్రికెట్ కర్నూలు వర్సెస్ బళ్లారి(బిఐఓసి) జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో బళ్లారి(బిఐఓసి) జట్టు విజయం సాధించింది.

## 13న మండల సర్వసభ్య సమావేశం

**దేవనకొండ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :**

ఈ నెల 13వ తేదీన స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపిడిఓ ఇద్రుష్ భాష ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్,వ్యవసాయం,గృహ నిర్మాణం,ప్రాథమిక విద్య,ఉపాధి హామీ పథకం,పారిశుద్ద్యం,వెలుగు,ప్రజారోగ్యం,పశుపోషణ,స్త్రీ శిశుసంక్షేమం,రెవెన్యూ మరియు పౌరసరఫరాలు,పంచాయతీరాజ్,విద్యుత్ వంటి అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కావున మండలంలో ప్రజా ప్రతినిధులందరు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## దూదేకులు ఐక్యతతో హక్కులు సాధించుకోవాలి

**దేవనకొండ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :**



దూదేకులు(నూర్ భాషా) ఐక్యతతో హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ఆ సంఘం నాయకులు మలకన్న, నబీరసూల్, అల్లిపీరలు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన దేవనకొండ రెయిన్‌బో పాఠశాల ఆవరణలో దూదేకుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూదేకుల సంఘం బలోపేతానికి ప్రతిఒక్కరు ముందుండాలన్నారు. ఆర్థికంగా వెనుకబాటు ఉన్న కుటుంబాల పిల్లల ఉన్నత చదువుల కోసం ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూత కల్పించడానికి దూదేకుల సంఘం మండల సంక్షేమ నిధి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. త్వరలో మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. చట్టసభల్లో దూదేకులకు ఎంపి,ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలని రాష్ట్ర,జిల్లా కమిటీలు ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మన హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూర్‌భాషా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 16న శ్రీసూర్యనారాయణస్వామి కళ్యాణం,రథోత్సవం



**నందికొట్కూరు,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** శ్రీ శోభకృత్ నామ మాఘ శుద్ధ రథసప్తమి పురషష్కారించుకొని ఈ నెల 16వ తేదీన శ్రీఛాయాఉషా సమేత శ్రీసూర్యనారాయణస్వామి వారి కళ్యాణం మరియు రథోత్సవం నిర్వహించబడు తుందని ఆలయ అర్చకులు చిత్తూరు సురేష్‌కుమార్ తెలిపారు.శుక్రవారం ఉదయం 5 గంటలకు స్వామివారికి అభిషేకం, 8 గంటలకు రథసప్తమి, దాతల కుంకుమార్చన పూజా కార్యక్రమాలు, 10 గంటలకు కళ్యాణ మహోత్సవం, 1 గంటకు తీర్థప్రసాదాలు, సాయంత్రం మూడు గంటలకు పురవీధుల గుండా కళ్యణ మూర్తులు రథంపై ఆశీనులు కాగా పురవీధుల గుండా ఊరేగింపు జరుపబడుతుందని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహాకులు తెలిపారు.

## శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నందికొట్కూరు,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి ఆత్మార్పణము అగ్నిగుండ ప్రవేశం సంధర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవి సేవాదళ్ గ్రంధి కృష్ణమూర్తి పర్యవేక్షణలో రెండు రోజులు ఉత్సప కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజు దేవతా విగ్రహాములకు మండపారాధన, దీపోత్సవం,ఏకాహం ప్రారంభం,ఆదివారం సుప్రభాత సేవ, విశిష్ట అభిషేకం, గణపతి, లలిత సహస్ర రుద్రహోమం, తీర్థ ప్రసాదాల వినియోగం, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 16న గ్రామీణ బంద్ విజయవంతం చేయండి

**నందికొట్కూరు,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక కార్పోరేట్ విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు 16న తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐటియుసి నంద్యాల జిల్లా అధ్యక్షులు వి.రఘురాంమూర్తి పిలుపప నిచ్చారు. ఆదివారం స్తానిక కార్యాలయంలో బంద్ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేంద్రంలోని మోడీ సర్కార్ మోసం చేసిందన్నారు. మోడీ ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కారించకుండా ప్రజలను మత పరంగా రెచ్చ కొడుతు మల్లీ తామే అధికరంలోకి వస్తామని చెపుతున్నారని, సుస్థిర అభివృద్ధి అంటే దేశంలో ఉద్యోగుల కల్పన, ఉపాధి అవకాశాలు పెరగాలని, పారిశ్రామిక ఉత్పత్తులు పెరగలి, ప్రభుత్వ రంగ సంస్థలు ఎక్కువ పెరగాలి ఇవేమి పట్టించుకోని మోడీ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన తెలిపారు. సమస్యల పరిష్కారానికి చేపట్టిన బంద్‌ను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనువాసులు, ఏపి మహిళా సంఘం నాయకురాలు సుశీలమ్మ, రమణయ్య, సలాం, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అరబిక్ విద్యార్థుల పట్టాల ప్రధానోత్సవం



**వెలుగోడు,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** పట్టణంలోని జామియా సిరాజుల్ ఉలూమ్ అరబిక్ కళాశాలలో గత పది సంవత్సరాల నుండి వివిధ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాల ప్రధానం ఘనంగా నిర్వహించారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బెంగుళూరు పట్టణానికి చెందిన హాజరత్ మౌలానాముప్తి సాగీర్ అహమ్మద్‌ఖాన్,అతిథులుగా హాజరత్ మౌలానా పి.ఎం.మొహమ్మద్, ముజ్జం మిల్, హాజరత్ మౌలానా మొహమ్మద్‌గౌస్, మాట్లాడుతు పపట్టాలు పొందిన విద్యార్థులు మరింత ఉత్సహంతో ఉన్నత విద్యను అభ్యసించాలని వారు సూచించారు. గత 10 సంవత్సరాల నుండి ఈ విద్యా సంవత్సరానికి ఆఫఫీస్, ఆలీమ్,ఖారీ కోర్సులు పూర్తి చేసిన 118 మంది విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జామియా సిరాజుల్ ఉలూమ్ అధ్యక్షులు రెహామాన్‌ఖాన్, జనరల్ సెక్రటరి మహబూబ్ రెహ్మాన్,అధ్యాపకులు జవాద్, మౌలానా దావూద్,అస్లాం మౌలానా, మొహ్మద్ మౌలానా, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించండి

### -ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు




**కరూ ్నలు విద్య, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన కె శ్యామ్యూల్‌కు ఎస్టీయు కర్నూలు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికె జనార్థన్‌లు, సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం శాలువలతో ఘనంగా సన్మానించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు తమ సంఘం పక్షాన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో మెడికల్ బిల్లులు, ఎన్ఓలు, విచారణలు త్వరగా పూర్తిచేయాలని సుదీర్ఘకాలం పాటు పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజేషన్ ప్రక్రియను చేపట్టాలని 2017లో సమగ్ర శిక్షా అభియాన్ కింద అదనపు తరగతి గదులు మంజూరై మధ్యలో నిలిచిపోయి అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదుల నిర్మాణాలను పూర్తిచేయాలని, పాఠశాల నిర్వహణ నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని డిఈఓను కోరారు. డిఈఓ గారు సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్టీయు సీనియర్ నాయకులు ముదాసిర్ అహమ్మద్, గోవింద్, శ్రీధర్, దేవదాసు, గోవిందు నాయక్, ఇస్మాయిల్ శివనాగిరెడ్డి, సురేష్ నాగరాజు, సుధాకర్ గౌడ్ శాంత ముర్తుజావలి, యల్లనాగరాజు భాస్కర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..

### - 22ఏళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు

**ఆదోని,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలో 1999-2002లో బీకాం తెలుగు మీడియం చదువుతున్న పూర్వ విద్యార్థులు 22ఏళ్ల తర్వాత ఆదివారం కలుసుకున్నారు. అందరు కలుసుకుని ఆడుతూ పాడుతూ అలనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. అలనాటి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సురేష్,అధ్యాపకులు అయ్యప్ప,రామకృష్ణ,చంద్రశేఖర్, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు యగ్గటి మహదేవప్పలు మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాలకు ఓ చరిత్ర ఉందని ఎందరో విద్యార్థులు ఇక్కడ చదివి నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. 22ఏళ్ల తర్వాత అందరిని కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు స్వరూప్,అనోకు,చిరు,శ్రీనివాస్,వెంకటేష్,గురురాజ,రమేష్,ఉదయ్, రామకృష్ణ స్వామి,కేశవ్‌రెడ్డి,జగదీష్,గిడ్డయ్య పాల్గొన్నారు.



# కొలిమిగుండ్లలో వైసీపీ నుండి టీడీపీలోకి పెద్దఎత్తున వలసలు

- ఉపసర్పంచ్ నాగయ్యతోపాటు పలువురు టీడీపీలోకి వలస
- తీవ్ర ఆందోళనలో వైసీపీ శ్రేణులు
- పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామన్న మాజీ ఎమ్మెల్యే బీసీ



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున టీడీపీలోకి వలసలు వెలుతున్నారు. దీంతో వైసీపీ శ్రేణుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుంది. తాజా ఆదివారం కొలిమిగుండ్ల మండల కేంద్రానికి చెందిన గ్రామ వైస్ సర్పంచ్ పెద్ద నాగయ్య, గిట్టన్నగారి నాగేశ్వరరావు, బండకాటి కేశవ, తలారి చంద్రగోపాల్, తలారి వెంకట సుధాకర్, తలారి చెన్నయ్య, కుల్లే నాగకుళాయి, తలారి శ్రీనివాసులు తదితరుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. వీరికి బీసీ జనార్ధన్‌రెడ్డి పార్టీ కండువావేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కొలిమిగుండ్ల మండల కేంద్రానికి చెందిన వైస్ సర్పంచ్ పెద్ద నాగయ్యతోపాటు సుమారు 50 కుటుంబాలకు పైగా కార్యకర్తలు టీడీపీలో చేరడం కొలిమిగుండ్ల మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవల కొద్ది రోజుల వ్యవధిలోనే కొలిమిగుండ్ల మండల కేంద్రానికి పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడుతుండడం వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో అంతర్మధనం నెలకొంది. ఇదిలా ఉండగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉపసర్పంచ్ పెద్ద నాగయ్య, తలారి సామాజిక వర్గానికి చెందిన పలువురు కార్యకర్తలు టీడీపీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కుటుంబాలకు భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీతోపాటు వ్యక్తిగతంగా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే రా ష్ట్రం బాగుపడుతుందని రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారని ఈ సందర్భంగా బీసీ జనార్ధన్‌రెడ్డి వా ఖ్యానించారు.

## అభివృద్ధి,సంక్షేమ పథకాలను గడప వద్దకే అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్..

**- ఆలూరు వైసిపి ఇంచార్జ్ బి విరుపాక్షి**



**ఆలూరు, పిబ్రవరి 11, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతిఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడప వద్దకే అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆలూరు వైసిపి ఇంచార్జ్ బి విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలూరు నియోజకవర్గంలోని నేమకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ప్రేమ్‌కుమార్ ఆద్వర్యంలో మండల కన్వినర్ మారయ్య అధ్యక్షతన నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో పర్యటించారు. విరుపాక్షికి గ్రామంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ విరుపాక్షి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలతో గ్రామాల రూపురేఖలు మార్చారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలను ఇంటివద్దకే తీసుకొచ్చారన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీతో పాటు ఇవ్వని హామీలను కూడా సిఎం జగన్ నెరవేర్చారన్నారు. వైకాపా ప్రభుత్వంలో రైతన్నలకు సిఎం జగన్ పెద్దపీఠ వేసి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఎన్నో ఏళ్ల నుండి ఉన్న భూసమస్యలను పరిష్కరించి అర్హత గల వారికి ఆ భూములపై సర్వహక్కులు కల్పించిన ఏకైక సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న సిఎం జగన్‌ను రెండోసారి సిఎంగా గెలిపించుకోవాలన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గం నుండి తనను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానన్నారు. అలాగే సంఘాల మజార గ్రామ పంచాయతీలో వెలసిన గ్రామదేవత సుంకులమ్మ అవ్వకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయం నిర్మాణం కొరకు రూ.50వేలు విరాళం అందచేశారు.

## శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం ఈవోగా.. ఎండోమెంట్ ఉపకమిషనర్



**బేతంచెర్ల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మహాలక్ష్మి, శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం నూతన కార్యనిర్వాహణాధికారిగా దేవాదాయశాఖ ఉపకమిషనర్ రామాంజనేయులు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. వీరికి దేవస్థాన అర్చకులు, వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వీరిచే స్వామిఅమ్మవార్లకు పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యనిర్వాహణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన రామాంజనేయులును వేదమంత్రోచ్చరణలతో ఆశీర్వదించారు. అనంతరం రామాంజనేయులు క్షేత్ర పరిసరాలన్ని పరిశీలించి భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పై సిబ్బందితో ఆరా తీశారు. అలాగే ప్రస్తుతం ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి బుగ్గన మరియు ట్రస్ట్ బోర్డు సలహాలు తీసుకుని భక్తుల సౌకర్యాలు పెంచి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు.

## నేడు జగనన్నకు చెబుదాం

**- స్పందన కార్యక్రమం**

**నంద్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని వైఎస్ఆర్ సెంటినరీ హాలులో 12వ తేది సోమవారం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు తెలిపారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం సోమవారం ఉదయం 9.30గంటలకు ప్రారంభమవుతుందని స్పందన కార్యక్రమానికి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కేంద్రంతోపాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## కైలాసద్వారం వద్ద ఏర్పాట్లు పరిశీలన

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి11, ప్రభాతవార్త** శ్రీగిరిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మార్చి 01 నుండి 11 వ తేది వరకు జరుగనున్న నేపధ్యంలో ఆదివారంనాడు శ్రీశైలం దేవస్థానం ఈఓ డి. పెద్దిరాజు కైలాసద్వారం వద్ద ఏర్పాట్లును ఆదికారులతో కలసి క్షేత్రాస్థాయిలో పరిశీలించారు. భక్తులు క్షేత్రంకు ఆదిక సంఖ్యాలో చేరుకుంటుండడంతో కాలిబాటలో అటవిశాఖ, వైద్యఆరోగ్యశాఖ మొదలైన శాఖల సమన్వయంతో పలు ఏర్పాట్లు చేయడం జరిగింది. అదే విధంగా ఈఓ మాట్లడుతూ కైలాసద్వారం వద్ద భక్తులు సేదతీరేందుకు వీలుగా గతములో మాదిరిగానే విశాలమైన చలువపందిర్లను(తాత్కలిక షేడ్డు)వేయడంతో పాటు మంచినీటి వసతి, తాత్కలిక విద్దీకరణ మొదలైన ఏర్పాట్లు చేయలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో కైలసద్వారం వద్ద ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుకు చర్యలు తీసుకోవలన్నారు. కైలాసద్వారం వద్ద అన్నదానం చేసే దాతలకు దేవస్థానం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రామకృష్ణ, శ్రీశైలంప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్, నీటి సరఫరా విబాగం సహాయ ఇంజనీరు రాజేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.



## టిడిపి వారు ధైర్యముంటే నంద్యాల్లో ఎలాంటి అభివృద్ధి చేశారో చెప్పండి

**-తెదేపా నాయకులకు అభివృద్ధి కనబడలేదా?**



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** తెదేపా పాలనో నంద్యాలకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని మా వైసీపీ పాలనో అభివృద్ధి అమడదూరం పాకిందని ధైర్యంగా చెప్పుకునే హక్కు మాకుందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష పేర్కొన్నారు. ఆదివారం నూనెపల్లె మార్కెట్‌యార్డులో రూ.60 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాలలో అభివృద్ధి జరుగుతున్నా కళ్లుండి కానరాని ప్రతిపక్షాలను ఆ దేవుడే కాపాడాలనా న్నరు. నంద్యాలలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని నాలగైదు రోజుల్లో రూ.10 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. నూనెపల్లె మార్కెట్‌యార్డులో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. సెల్ఫ్‌డెవలప్‌మెంట్ దిశగా ఆదాయవనరులుగా మారుతుందన్నారు. నంద్యాల ప్రాంతంలో మిర్చియార్డును ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరగా ఇచ్చిన మాటకు కట్టుబడి మిర్చియార్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈయార్డు ద్వారా నంద్యాల, కర్నూలు, పొరుగుజిల్లాల మిర్చిరైతులకు ఉపయోగపడుతుందన్నారు. గత సంవత్సర కాలం నుండి మిర్చికొనుగోలు సాగిస్తున్నారన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని వరి, మొక్కజొన్న, మిర్చి పంటలను రైతులు కాపాడుకోగలిగారన్నారు. ఇదంతా దూరదృష్టికి తార్కారం అన్నారు. రైతులకు జొన్న మద్దతు ధరలు ప్రకటించి ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి శరవేగంగా పరుగులు తీస్తున్న తరుణంలో టిడిపి నాయకులుచేస్తున్న అసత్య అరోపణలు మంచిదికాదని హితువు పలికారు. నంద్యాల ఏమి అభివృద్ధి జరుగుతుందో కళ్లుండి చూడలేని విధంగా వారికి కొత్తరోగం వచ్చిందని ఏద్దేవా చేశారు. ఎన్నికలు వస్తున్నాయి మాయమాటలు చెబుతారు అలాంటి వారి మాటలు నమ్మవద్దని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీపీఎస్‌సి సభ్యుడు సిద్దం శివరాముడు, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ మాబున్నిసా, దృశ్యకళల డెరెక్టరు సునీత అమృతరాజు, ఎపీఎస్సీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, వైసీపీ నాయకులు పార్ధుడు, అమృతరాజు, కత్తిశంకర్, మునయ్య, రవి, అప్పన్న గౌడ్, జలిల్‌బాష, మాబాష, బాలపక్కీరయ్య, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని గజమాలతో సత్కరించిన టీడీపీ శ్రేణులు



**బేతంచెర్ల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డిని ఆదివారం టీడీపీ శ్రేణులు గజమాలతో ఘనంగా సత్కరించాయి. నంద్యాల నుండి ప్యాపిలి వైపు బేతంచెర్ల మీదుగా కోట్ల వెలుతున్నారన్న సమాచారంతో టీడీపీ శ్రేణులు, కోట్ల వర్గీయులు పాతబస్టాండ్‌కు చేరుకున్నారు. అనంతరం కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పాతబస్టాండ్‌కు చేరుకోగానే టపాకాయలు పేల్చి సందడి చేశారు. అనంతరం గజమాలతో ఆయనను సత్కరించడం జరిగింది. ఇటీవల డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వందకు వందశాతం కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేరు ఖరారైందని వినిపిస్తుండడంతో అభిమానులు, టీడీపీ శ్రేణులు ఆయనకు గజమాలలు, టపాకాయలతో స్వాగతం పలకడంతో మండలంలో రాజకీయ చర్చ ఊపందుకుంది. ఆయా కార్యక్రమాల్లో అంబాపురం సర్పంచ్ శ్రీనివాసుల యాదవ్, బుక్కాపురం సర్పంచ్ తలారి నాగరాజు, పుట్టపాశం వెంకటేశ్వర్లు, సుభాన్, ముల్లా, భూపాల్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కోట్ల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి చేసేందుకు ఎప్పుడు ముందుంటాం : టీజీ భరత్



**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** కర్నూలు ప్రజలకు సేవ చేసేందుకు తాము ఎప్పుడు ముందుంటామని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. నగరంలో బుధవారపేట ఆర్చ్ వద్ద ఆదరణ డేకేర్ సెంటర్ అధ్వర్యంలో పేద మహిళలు, వృద్దులకు చీరల పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి టీజీ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు, వృద్దులకు చీరలను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను పుట్టిన పెరిగిన కర్నూలు నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. కులం మతం చూడకుండా అందరికి తాము మేలు చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వీధుల్లో ప్రజల ఇబ్బందులను తీర్చడంతో పాటు అందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని హామి ఇచ్చారు. ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు ప్రజల కోసం పనిచేయడంలో విఫలమయ్యారన్నారు. ఆదరణ డేకేర్ సెంటర్ నిర్వాహకులకు ఎప్పటికి తమ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి అందరు మద్దతు ఇవా ్వలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు రామాంజనేయులు, అబ్బాస్, ముంతాజ్, నరేంద్ర, ఆదరణ డేకేర్ సెంటర్ అధ్యక్షులు రంజిత్, టిడిపి బూత్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం

**- పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు**



**తుగ్గలి, పిబ్రవరి 11, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో పేదప్రజలకు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో బాబు షూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ.. కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కెఈ శ్యాంబాబుకు సర్పంచ్ చౌడప్ప, సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్‌యాదవ్‌లు ఘనస్వాగతం పలికారు. అనంతరం కెఈ శ్యాంబాబు బొందిమడుగుల గ్రామంలో ఇంటింటికి వెళ్లి టిడిపి పార్టీ ప్రజలకు అందించే సూపర్‌సిక్స్ పథకాలు వివరిస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయని, యువతకు ప్రతి ఏటా జాబ్‌క్యాలెండర్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చి యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని, వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, జనసేన నాయకుడు సిజి రాజశేఖర్, జిజి రాళ్ల సోమశేఖర్‌గౌడ్, నల్లగుండ్ల రవితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే మహా బాగ్యం

**- మున్సిపల్ చైర్మన్ ఆసియా**



**ఆత్మకూరు ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్యమే మహాబాగ్యం అంటూ వైద్య వృత్తిలో ముందుకు వెళ్తూ పేదప్రజలకు ఉచితంగా సేవ అందించేందుకు ముందుటానని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీరామ్ నగర్‌లో రషీద్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఏఆర్ క్లినిక్‌లో పట్టణ ప్రజలకు ఉచితంగా మెడికల్ క్యాంపు శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా రోగులకు బిపి, షుగర్, హెచ్‌పి పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సరైన సమయంలో వైద్యం అందక ఎంతో మంది పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. అలాంటి పేద వారికి వైద్యం అందించే విదంగా అన్ని వేళల అండగా ఉంటామని వివరించారు. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ మా తండ్రి చొరవతో ప్రత్యేక క్లినిక్ ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు అన్ని విదాలుగా సేవలు అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షామి సుల్తాన, తదితరులు పాల్గోన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి11, ప్రభాతవార్త :** శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీస్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## వైకాపా సీనియర్ నేత కైప శ్రీధర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ పోచా, శాప్ చైర్మన్ బైరెడ్డి



**మిడుతూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త;** మండలంలోని పీరుసాహెబ్‌పేట గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు కైపా శ్రీధర్‌రెడ్డి ఇటీవల మృతిచెందారు. దీంతో ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిలు ఆదివారం కైప శ్రీధర్‌రెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీధర్‌రెడ్డి వైకాపా పార్టీ కోసం, గ్రామం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని నేతలు కొనియాడారు. పార్టీకి ఆయన లేని లోటు తీర్చలేమని పోచ, బైరెడ్డి అన్నారు. ధైర్యంగా ఉండాలని, మీకు వెన్నంటి మేమంతా ఉంటామని కుటుంబ సభ్యులకు నేతలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజలు, స్థానికులు పాల్గొన్నారు.

## రూ.2లక్షలు విలువ చేసే పంచలోహ విగ్రహాలు విరాళం



**నందికొట్కూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** పట్టణంలో శ్రీఆంజనేయస్వామి దేవాలయానికి రూ.2లక్షలు విలువ చేసే ఉత్సవ మూర్తులైన శ్రీచెన్నకేశవస్వామి, శ్రీదేవి, భూదేవి పంచలోహ విగ్రహాలను పక్కిరెడ్డిగారి జనార్ధనరెడ్డి ఆయన సతీమణి పి.సత్యప్రభ వారి కుమారుడు రాజశేఖర్‌రెడ్డి విరాళంగా అందజేశారు. ఆదివారం అర్చకులు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయంలో దాతల సమక్షంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. దాతలు తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరు నుండి ప్రత్యేకంగా విగ్రహాలను తెప్పించారని ఆలయ ధర్మకర్త లక్ష్మిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏ.డి.రమణ, సభ్యులు, అధిఖ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో మైనార్టీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**: మాజీ హాజ్‌కమిటి చైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్**
**: ఆత్మీయ సమావేశానికి భారీ స్థాయిలో తరలి వచ్చిన మైనార్టీలు**
**: రాజకీయ, ఆర్థికంగా ముందడుగులో మైనార్టీలు ఉండాలి**
**: శ్రీశైలం నియోజకవర్గంలో 63శాతం ఓటు బ్యాంకు మైనార్టీలదే**

**ఆత్మకూరు ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో మైనార్టీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విదంగా ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ మాజీ హాజ్ కమిటి చైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎండబ్ల్యు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నియోజకర్గ మైనార్టీల ఆత్మీయ సమావేశానికి మైనార్టీలు భారీ స్థాయిలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రాజకీయంగా ఆర్థికంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. ఎన్నికల్లో ఎంఎల్‌ఏ అభ్యర్థిగా నిలిచే సత్తా మన దగ్గర ఉన్నప్పుడు మనకు ఎందుకు పార్టీ పెద్దలు టికెట్‌లు ఇవ్వరని ధ్వజమెత్తారు. శ్రీశైలం నియోజకవర్గంలో అత్యధికంగా 63శాతం ఓటు బ్యాంకు మైనార్టీలకు ఉందని వివరించారు. 45 సంవత్సరాల రాజకీయ చరిత్రలో మైనార్టీ హక్కులను కాపాడుకునే విదంగా ముందుకు రావాలని ఆలోచనతో ఈ సమావేశంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేటి యువతరం రాజకీయంలో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. త్వరలో జరగబోయో ఎన్నికల్లో మైనార్టీలకు ఉన్న సత్తాను చూపించుకోవాలని ధ్వజమెత్తారు. ఈ కార్య క్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ ముఫ్తి మౌళాన, మోమిన్ ముస్తాఫ, జబివుల్లా, వివిధ మండలాల మైనార్టీ సోదరులు, తదితరులు పాల్గోన్నారు.





## ప్యాపిలి టిడిపిలో వర్గపోరు

**: ఎవ్వరికి వారే కోట్లకు స్వాగతాలు**
**: తెలుగు తమ్ముళ్ళు ఏకమయ్యేదెన్నడు**



**ప్యాపిలి పిబ్రవరి11 ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గంలో అత్యంత రాజకీయ ప్రాధాన్యత కలిగిన ప్యాపిలి మండలంలోని రాజకీయాలు అంతుచిక్కని ఫజిల్ మారాయి. ఎవ్వరికి వారే యుమునాతీరు అన్న విధంగా వేరువేరు గ్రూపులుగా మారి రాజకీయ చదరంగాన్ని ఆడుతున్నారు. ఒకేతాటిపై నిలిచి టిడిపి విజయం కోసం పని చేయాల్సిన సైకిల్ నాయకులు గ్రూపు రాజకీయాలు చేస్తున్నారు. మండలంలో బలంగా ఉన్న కెయి, కోట్ల వర్గాలు ఒక వర్గంగా, టిడిపి ఇన్‌చార్జీ ధర్మారం సుబ్బారెడ్డి మరోక గ్రూపుగా ఏర్పడి రాజకీయాలను నడిపిస్తున్నారు. ప్యాపిలి పట్టణంలోని షాదీఖానాలో జరిగిన ఒక వివాహనికి హజరైన మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాశరెడ్డికి స్వాగతం చెప్పడానికి జాతీయ రహదారిపై టిడిపి నాయకులు రెండు గ్రూపులుగా ఏర్పడి నిలిచి ఉండటం ప్యాపిలిలో చర్చనీయాంశంగా మారింది. శ్రీనిధి డాబా వద్ద ఒక గ్రూపు, పెద్దమ్మ డాబా వద్ద మరోక గ్రూపు నాయకులు నిలిచి ఉండి ప్యాపిలికి వచ్చిన కోట్లకు స్వాగతం పలికారు. ప్యాపిలికి వచ్చిన కోట్లకు రెండు వర్గాలకు చెందిన నాయకులు మాజీ ఎమ్పీపి తొప్పల శ్రీనివాసులు, డోన్ మాజీ మునిసిపాలిటి చైర్మన్ కోట్రికె ఫణిరాజ్, మాజీ వైస్ చైర్మన్ కేశన్నగౌడు, వెంకటరమణాచారి, అలేబాద్ పరమేష్, వలసల రామక్రిష్ణ, గొల్ల రామ్మోహన్, నాగేంద్ర, గోపాలు, లక్ష్మినారాయణ తదితరులు స్వాగతం పలికారు. గ్రూపులను వీడి ఏకతాటిపైకి నాయకులు రాకపోతే మండలంలో సైకిల్‌కు పంచర్ తప్పదని ప్రజలు చమత్కరిస్తున్నారు.

